


# పెళ్ళికి ప్రయాణం

రుక్మిణి బెనర్జి
సంతోష్ పుజారి

Original Story (*English*) Going to a Wedding
by Rukmini Banerji
© Pratham Books 2004
Second Telugu Edition: 2009

Illustrations: Santosh Pujari
Telugu Translation: P. Santha Devi

ISBN: 81-8263-556-X

Registered Office:
PRATHAM BOOKS
633-634, 4th 'C' Main, 6th 'B' Cross,
OMBR Layout, Banaswadi, Bangalore 560 043
✆ 080-25429726 / 27 / 28

Regional Offices:
Mumbai ✆ 022-65162526,
New Delhi ✆ 011-65684113

Typesetting and Layout by: Trimiti Services

Printed by:

Published by PRATHAM BOOKS
www.prathambooks.org

The development of this book was sponsored by
Dubai Creek Round Table, Dubai, U.A.E.




Some rights reserved. This book is CC-BY-3.0 licensed.
Full terms of use and attribution available at:
http://www.prathambooks.org/cc

# పెళ్ళికి ప్రయాణం

రచన
రుక్మిణి బెనర్జీ

చిత్రములు
సంతోష్ పుజారి

అనువాదం
పి. శాంతాదేవి

మాచిన్నబాబాయికి పెళ్ళి అవుతోంది.
పెళ్ళి పల్లెటూళ్ళో అవుతోంది.
మేమందరమూ పెళ్ళికి వెళ్తున్నాము.
మేము రైల్లో వెళ్తున్నాము.


VADODARA

అందరికంటె ముందస్తుగా స్టేషనుకు వచ్చినవాళ్ళం మేము.
మానాన్నగారు, అమ్మగారు, మాతమ్ముడు, నేనూను.


VADODARA

మాదగ్గర ఒకపెద్దసంచి,రెండుచిన్నసంచీలు ఉన్నాయి.
మాదగ్గర ఒక ఎర్ర వాటర్ బాటిల్ కూడ ఉంది.




ఇంకా రైలు రాలేదు.

చాలామంది జనం వస్తున్నారు.

అందరూ రైలుకోసం ఎదురు చూస్తున్నారు.

కాని, మాకుటుంబంలోని ంగతా వారంతా ఏరీ?



అరుగో! మాతాతగారు కనిపిస్తున్నారు.
ఆయన నెమ్మదిగా నడుస్తున్నారు.
ఆయన మాకోసం చూస్తున్నారు.
మా మామ్మగారు ఆయన వెనకాల ఉన్నారు.


VADODARA

నాకు దాహం వేస్తోంది.
నేను కూల్ డ్రింక్ త్రాగచ్చా?
మా తమ్ముడికి ఆకలి వేస్తోంది.
మాతమ్ముడికి చిప్స్ తినాలని ఉంది.


VADODARA

"ఆగండి, మనం ఇంకా రైలు ఎక్కనేలేదు,
మీకు ఆకలి వేస్తే తినడానికి మిఠాయిలు తెచ్చాను.
దాహం వేస్తే త్రాగడానికి మంచినీరు తెచ్చాను.
కాని రైలు వచ్చేవరకు ఆగండి" అంది అమ్మ.


VADODARA

మా తాతగారి దగ్గర చాలా చిన్న సంచీ ఉంది.
ఆయన దగ్గర కర్ర కూడా ఉంది.
మా మామ్మగారిది పెద్ద సంచీ.
బహుశః అందులో తినడానికి మంచిమంచి
తినుబండారాలు ఉండి ఉంటాయి.


ADODARA


మా లావుపాటి అత్తయ్య వచ్చింది.
ఆ డ సన్నటి భర్త కూడా వచ్చారు.
వాళ్ళ దగ్గరున్న పెట్టె నిండా బట్టలున్నాయి.
చక్కగా తయారవ్వడం వాళ్ళిద్దరికీ చాలా ఇష్టం.


ODARA
VADODARA

ఇంతలో పెద్ద చప్పుడయ్యింది.
అదిగో! రైలు వస్తోంది, రైలు వస్తోంది.
అందరూ రైలు ఎక్కడానికి త్వరపడుతున్నారు,
ఇంతకీ పెళ్ళికొడుకు ఏడీ?


VADODARA
VADODARA

మేమందరం సిద్ధంగా ఉన్నాము.
కాని పెళ్ళికొడుకు ఏడీ?
మానాన్నగారు మాబాబయ్యను వెతకడానికి వెళ్తున్నారు.
మాతాతగారు కూడ చూస్తున్నారు.
మా అమ్మకు చాలా గాభరాగా ఉంది.
కాని మా మామ్మగారు మాత్రం చిన్నగా నవ్వుతున్నారు.



"అడుగో! అక్కడున్నాడు" అన్నారు మా మామ్మగారు.
మా బాబయ్య మావైపుపరుగెత్తుకు వస్తున్నాడు..
"క్షమించండి, క్షమించండి" అంటున్నాడు.
మేమందరం రైలెక్కాము, రైలు స్టేషను దాటింది.



పిల్లలు తమ అనుభవాలను ఇతరులతో పంచుకోవాలని ఎప్పుడూ అనుకుంటారు. "పెళ్ళికి ప్రయాణం" కథ ఆ అనుభవం ఎంత ఆనందంగా ఉంటుందో చూపిస్తుంది.

## ఈ క్రమణికలో మరికొన్ని పుస్తకాలు

| | |
|---|---|
| మార్కెట్ కు వెళ్ళడం | పుస్తకం కొనుక్కోవాలని |
| ఇంటికి వెళ్ళడం | మా బాలవాడి |

అనేక భారతీయ భాషలలో ప్రచురితమయి, ఉత్తేజింప చేసే అద్భుతమైన కథలకోసం దర్శించండి www.prathambooks.org

మా పుస్తకాలు ఇంగ్లీషు, హిందీ, తమిళం, తెలుగు, కన్నడ, మరాఠి, గుజరాతి, బెంగాలి, పంజాబి, ఉర్దూ మరియు ఒరియా భాషలలో లభ్యమవుతాయి.

PRATHAM BOOKS

అతి తక్కువ ధరలలో అత్యంత లువైన బాలల సాహిత్యాన్ని, భారతీయ భాషలలో

Age Group : 3-6 years
Pelliki Prayanam (Telugu)
MRP Rs. 15.00

ISBN 81-8263-556-X
9788182635562